

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి



సోమవారం 31 మార్చి 2025 5 పేజీలు


## పండుగ పూట విషాదం..

# నీటమునిగి నలుగురి మృతి

**సూర్య ఎల్లారెడ్డి**





నూతన ఉగాది సంవత్సరం సందర్భంగా ఆనందంగా గడపవలసిన ఇంట్లో రోజ రోదనలతో నిండిపోయింది ఊరంతా విషాదంగా మారి పోయింది ఒకే కుటుం బంలో నలుగురికి నలుగురు నీటి మునిగి చనిపోవడంతో ఊరంతా విషాదం నెలకొంది ఉగాది పండుగపూట నీట మునిగి నలుగురు మృతి చెందిన ఘటన ఎల్లారెడ్డి మండలం వెంకటాపూర్? (అగ్రహారం) గ్రామ శివారులోని పెద్ద చెరువు బ్యాక్‌వాటర్‌లో చోటుచేసు కుంది. ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేశ్?? తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని భిక్కనూరు గ్రామ పరిధిలో గల వెంకటాపూర్?కు చెందిన మౌనిక(26) ముగ్గు రు పిల్లలు మైతిలి(10), అక్షర(9), వినయ్?(7)లతో కలిసి శనివారం మధ్యాహ్నం పొలం పనుల నిమిత్తం వెళ్లారు. అనంతరం చెరువు వద్దకు వెళ్లి మౌనిక దుస్తులు ఉతుకుతు ఒడగా.. పిల్లలు స్నానం చేసేందుకు చెరువులో దిగారు. కాగా.. చెరువులో భారీ గుంత ఉండడంతో పిల్లలు అందులో మునిగిపోయారు. వారిని గమనించిన పినతల్లి మౌనిక కాపాండేందుకు వెళ్లి ఆమె కూడా నీట మునిగింది. సాయం త్రం దాటినా నలుగురు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. అనంతరం చెరువు వద్దకు వెళ్లి చూడగా దుస్తులు కనిపించినా ఎవరి ఆచూకీ కనిపించలేదు. దీంతో కుటుంబీకులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి తర్వాత వినయ్? మృతదేహం నీటిపై తేలింది. దీంతో మిగతా వారికోసం గాలించగా ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరి (మిగతా 2లో)

## కామారెడ్డి జిల్లాలో

# అల్ఫాజోలం రాకెట్‌ను పట్టుకున్న పోలీసులు

- మూడు లక్షల 20వేల విలువైన మత్తు పదార్థాల స్వాధీనం
- ముగ్గురు నిందితుల అరెస్ట్ మరొకరు పరారీ
- మత్తు పదార్థాలు అమ్మిన, నిల్వ ఉంచిన, వినియోగించిన కఠిన చర్యలు
- కామారెడ్డి ఎస్పి రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ఆల్ఫా జోలం రాకెట్ ను మద్నూర్, బిచ్కుంద, పోలీసులు పట్టుకున్నారు. 263 గ్రాముల అల్ప జోలం స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు ని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదివారం తెలిపారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రానికి చెందిన ఉడతల వార్ సురేష్ గౌడ్ వద్ద అల్ఫజోలం ఉందన్న సమాచారం మేరకు (మిగతా 2లో)





## బలోపేతం కానున్న

# మహిళా సంఘాలు...

- 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాలకే..
- ప్రభుత్వ తీరుపై మహిళా సంఘాల హర్షం..
- సొసైటీలకు కష్టకాలమే?
- మహిళ సాధికారతకు న్యాయం!



**సూర్య- నవీపేట్**



స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ఐకెపి సంఘాల ద్వారా 50 శాతానికి పైగా దాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించనున్నాయి. మాజీమంత్రి,,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మండలంలో జరిగిన సభలలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తేనే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పలుమార్లు ప్రకటించారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం సగానికి పైగా కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించారు. గతంలో నవీపేట్ మండలంలో మహిళా సంఘాలకు కేవలం మూడు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు ఉండగా ప్రస్తుతం 18 కేంద్రాలను అప్పజెప్పడం పట్ల మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ను దృష్టిలో పెట్టుకొని వానకాలం సీజన్ నుండి దొడ్డు, సన్నరకం కొనుగోలు (మిగతా 2లో)

## అంబులెన్స్‌లో ప్రసవం - తల్లి బిడ్డ క్షేమం

**సూర్య - మోపాల్**



పురటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో అంబులెన్స్ ప్రసవించింది. సాలూర మండలం, మందార్నా గ్రామానికి చెందిన చెంద్ర బాగాకు పురటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అంబు లెన్స్ కు ఫోన్ చేశారు. ఆమెను అస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ శివ దినేష్ ప్రసవం చేశారు. తల్లి బిడ్డ సురక్షితంగా వున్నారని, వారిని బోధన్ అస్పత్రిలో జెయిన్ చేసినట్లు ఈఎంటీ శివదినేష్, పైలెట్ వెంకట్ తెలిపారు.

## కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్, టీజీవో సంఘాల ఆధ్వర్యంలో

# నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం..

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నేడు తెలుగువారి నూతన సంవత్సరం అయినటువంటి శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సరమును పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్, టీజీవో సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు వేద పండితులు శ్రీ ఆంజనేయ శర్మ వారి శిష్య బృందంచే శ్రీ విశ్వావసు నామ(మిగతా 2లో)



### కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్, టీజీవో సంఘాల ఆధ్వర్యంలో

# నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం..

(మొదటి పేజీ తరువాయి)




నూతన ఉగాది వేడుకలు మరియు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా జరిగినది.. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం లో రాష్టం మరియు కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయి అని చిన్న పాటి ఒడిదొడుకులు ఉన్న పాలనాపరమైన ముందు చూపుతో సమస్యలు తొలగుతాయి అని నతెలిపారు.గౌ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభాలను తీసుకురావాలని తెలుపుతూ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ,మహిళా పండితుల పంచగా శ్రవణం ప్రశంసిస్తూ, ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన టిఎన్జీవోస్ మరియు టీజీఓ సంఘాలను అభినందించారు. పండితులు శ్రీ ఆంజనేయ శర్మ గారు మాట్లాడుతూ కలక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గారి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు జరుపుకోవటం ఆనందంగా ఉందని,మహిళా పండితులతో పంచగా శ్రవణం మొట్టమొదటి సారిగా మన కామారెడ్డి లో జరిగినది అని తెలియజేసారు. పంచాంగ శ్రవణం అనంతరం ఉగాది పచ్చడి వితరణ చేయడం జరిగినది.. ఈ కార్యక్ర మంలో..జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి... జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్ మరియు సాయి రెడ్డి టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు..సహాధ్యక్షులు ఎం చక్రధర్.. కోశాధికారి ఎం దేవరాజు ..ఉపాధ్యక్షులు లక్ష్మణ్..జాయింట్ సెక్రెటరీ గణేష్ మరియు కార్యవర్గ సభ్యులు..మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బలోపేతం కానున్న మహిళా సంఘాలు...

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలు వేరువేరుగా నిర్వహించనున్నారు. దొడ్డు, సన్న రకం వరి ధాన్యాన్ని విడివిడిగా కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించి రైతులు అధికారుల చుట్టూ తిరగకుండా వారి ఖాతాలలో డబ్బులు జమ చేయాల్సి ఉంది. రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు బోనస్ ను పొందే అవకాశం ఉంది. మండలంలో మహిళా సంఘాలు ఈసారి 2 దొడ్డు రకం, 16 సన్న రకం మొత్తం 18 కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధం అయ్యారు. అవసరమైతే మరికొన్ని సెంటర్లు పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎండలు మండుతున్నందున మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమైనవి కాబట్టి. ధాన్యం కొనుగోలుకు కావలసిన హమాలీలు, తేమను కొలిచే, తూకం వేసే యంత్రాలతో పాటు అవసరమైన సామాగ్రిని మహిళా సంఘాలు సమకూర్చుకొని కొనుగోలు కేంద్రాలను తొందరగా ఏర్పాటు చేసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ దిశగా సోమవారం మండలంలోని నాగేపూర్ గ్రామంలో ఐకెపి మహిళ సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారు. రాష్ట్రంలో తుఫాను హెచ్చరికలు, చెడగొట్టు వానలు పడే ఆస్కారం ఉంటుంది కాబట్టి ధాన్యం తడవకుండా చూసుకోవాలని ఉన్నత అధికారులు ఆదేశించారు. గత వానకాలం సీజన్ లో సన్న రకానికి బోనస్ రాదేమో అనే ఉద్దేశంతో ఎక్కువమంది రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించారు. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇవ్వడంతో ఎక్కువమంది రైతులు నిరాశ చెందారు. ఈ సారి బోనస్ ను దృష్టిలో పెట్టుకొని యాసంగి సీజన్ లో మండలంలో రైతులు 25 వేల 2 వందల ఎకరాలలో సన్న రకం వరి ధాన్యాన్ని గణనీయంగా సాగు చేశారు. 65 ఎకరాలలో దొడ్డు రకం వరి ధాన్యాన్ని సాగు చేశారు. ప్రతి రైతు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ఆశ్రయించనున్నారు. కాబట్టి అనుభవం లేని మహిళా సంఘాల వారు ధాన్యం కొనుగోలు విషయంలో ఏ మేరకు విజయవంతం కాగలరో చూడాలి.

**- సొసైటీలకు కష్ట కాలమేనా ?**

కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చే కమిషన్ డబ్బులతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అభివృద్ధి పథంలో నడిచాయి. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అభివృద్ధికి దూరం కానున్నాయి. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మండలంలో గల మూడు నవీపేట్, నాగేపూర్, బినోల సహకార సంఘలకు కలిపి దాదాపు ఒక కోటి ఆదాయం సమకూరేది. ఇలా వచ్చే కమిషన్ తో సిబ్బంది జీతా బత్యాలతో పాటు గోదాములు, సంఘం యొక్క నూతన భవనాలు నిర్మించుకొని ఫర్టిలైజర్, పురుగుల మందులను నిలువ చేసుకునేవారు. కొనుగోలు కేంద్రాలను ఐకెపి మహిళలకు అప్పగించడంతో ఆదాయ మార్గాలు లేక సొసైటీలకు కష్టకాలం రానుంది. మూడు సొసైటీల పరిధిలో సుమారు 15 గోదాములను లక్షలు వెచ్చించి ఫర్టిలైజర్ నిల్వ చేసుకోవడానికి నిర్మించారు. ప్రభుత్వ నిర్ణయంతో ఈ గోదాములు నిర్వహణ సాధ్యం కాక వేలవేల పోనున్నాయి.

**- మహిళ సాధికారత కొరకే..**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మహిళా సంఘాలకు, సొసైటీలకు క్వింటాలుకు సుమారు 32 రూపాయలు కమిషన్ వస్తుండడంతో అభివృద్ధి బాటలో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మండలంలోని మూడు సొసైటీలు సీజన్ కు మండలంలో కోటి రూపాయల వరకు ఆర్జిస్తున్నాయి. కానీ పాలకవర్గాలదే పూర్తి బాధ్యత కావడంతో స్వలాభం కోసం కొన్ని సహకార సంఘాలు వ్యాపారాల పేరుతో అవసరం లేకున్నా గోదాముల నిర్మాణాలు ఇతరత్రా అవకతవకలకు పాల్పడడం మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన ప్రత్యేకంగా మహిళా సంఘాలకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సగానికి పైగా ఐకెపి సంఘాలకు బాధ్యతలు అప్పగించడంతో మహిళా సంఘాలు లక్షల్లో ఆదాయం పొంది ప్రభుత్వ లక్ష్యం కంటే ఎక్కువ అభివృద్ధి చెందనుండడంతో మహిళా సంఘాలు ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాయి

# గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రామారెడ్డి గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించి బ్రిడ్జిని అందుబాటులోకి తేవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి వినతి పత్రం సమర్పించారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు రామారెడ్డి గంగమ్మ వాగు నిర్మాణ పనులను గత ప్రభుత్వము మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వము చేసిన పనులకు నిధులు కేటాయించకపోగా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేకపోవడం వలన పనులు అర్ధాం తరంగా నిలిచిపోవడం జరిగినది కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ మార్గము గుండా 15 గ్రామాల ప్రజలు వెళ్లేందుకు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది రాబోయే వర్షాకాల సీజన్లలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నందున దయచేసి వెంటనే నిధులను కేటాయించి బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని లేని ఎడల రాబోయే రోజులలో పెద్ద మొత్తంలో రోడ్డు నిర్బంధం చేసి ధర్నా కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండలప్రధాన కార్యదర్శి మైపాల్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కడెం శ్రీకాంత్ పాల్గొనడం జరిగినది.

# పండుగ పూట విషాదం.. నీటమునిగి నలుగురి మృతి

(మొదటి పేజీ తరువాయి)

మృతదేహాలను పోస్టుమార్టం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నలుగురి మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# కామారెడ్డి జిల్లాలో అల్ఫాజోలం రాకెట్ ను పట్టుకున్న పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

మద్నూర్, బిచ్కుంద పోలీసులు దాడులు చేసి 110 గ్రాముల అల్ఫజో లం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని సురేష్ గౌడ్ ను అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. సురేష్ గౌడ్ ఇచ్చిన సమాచారం మేరకు ఆయత్ నగర్ కు చెందిన దినేష్ కుమార్ మెహంతీ నీ అదుపులోకి తీసుకొని తీసుకొని విచారించినట్లు తెలిపారు. ఉప్పల్ నాచారం కు చెందిన కృష్ణ వద్ద కొనుగోలు చేసి మరింత ఎక్కువ రేటుకు అమ్ముతానని దినేష్ కుమార్ మెహంతీ తెలిపారు. అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా ఉప్పల్ కు చెందిన కృష్ణ వద్ద కొనుగోలు చేస్తున్నట్లు దినేష్ కుమార్ మెహం తీ తెలిపారు. హైదరాబాద్ నాచారంలోని టెంపుల్ ఆర్గానిక్స్ కంపెనీ లో 8 రకాల కెమికల్స్ కలిపి అల్ఫజోలం తయారు చేసినట్లు కృష్ణ వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. కృష్ణ వద్ద 153 గ్రాముల ఆల్ఫా జోలం, నాలుగు మొబైల్ ఫోన్ లు ఎనిమిది రకాల ముడి సరుకులు లభించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో మద్నూర్ కు చెందిన శ్రీనివాస్ గౌడ్ కు పలుసార్లు అల్ఫో జోలం విక్రయించిన సంబంధం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం శ్రీనివాస్ గౌడ్ పరారీ లో ఉండగా మద్నూర్ కు చెందిన సురేష్ గౌడ్, హయత్నగర్ చెందిన దినేష్ కుమార్ మహంతి ఉప్పల్ కు చెందిన కృష్ణ లను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ ఆధ్వర్యంలో బిచ్కుంద సీఐ మద్నూర్ ఎస్సై పోలీస్ సిబ్బంది ఆల్ఫాజూలం రాకెట్ ను చేదించారని ఎస్పీ తెలిపారు. ఆల్ఫాజూలం రాకెట్ ను చేయించిన మద్నూర్, బిచ్కుంద పోలీస్ లతోపాటు డిఎస్పి సత్యనారాయణ లను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నిషేధిత మత్తుపదార్థాలు కలిగి ఉన్న సరఫరా చేసిన అమ్మిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు.

## నూతన సంవత్సర ఉగాది సందర్భంగా కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరు

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



విశ్వావస నామ సంవత్సర ఉగాది సందర్భంగా రామారెడ్డి మండలం ఇసన్నపల్లి శ్రీ కాలభైరవ స్వామి ని దర్శించుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిలాల్లని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముందుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి 1కోటి రూపాయల నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రామ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో శ్రీ విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ పఠనం

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం రాత్రి ఉగాది పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో పూజారులు శ్రీ విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ పఠనం చేశారు. మండలంలో ని అన్ని గ్రామా ల్లో ప్రజలు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన

# మాజీ ఎంపీ బీబీ పాటిల్, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆదివారం జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, గ్రామ పెద్ద ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరి ంచారు. విగ్రహ ఏర్పాటుకు మాజీ ఎంపీ బీబీ పాటిల్ విగ్రహ దాత కాగా, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి గ్రిల్స్ మెట్ల నిర్మాణం తో పాటు ఇతర ఖర్చులను భరించి విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిం చారు. చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహ నిర్మాణం



పూర్తి చేసి ఆదివారం ఉగాది పండగ పర్వదినం మంచి రోజు కావడంతో విగ్రహాన్ని ఆవిష్కరి ంచారు. కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ ఎస్సై శివకుమార్, పిట్లంమార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారాం, జగదీష్, మాజీ సర్పంచ్ సంధ్యారాణి ప్రజా పండరి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, బంజ గంగారాం, సుదర్శన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, వై సాయిలు, సాలె హనుమాండ్లు, గోరే బాయ్, సలీం, యువజన సంఘం సభ్యులు విట్టల్ గౌడ్, అనిల్ రెడ్డి, సాలె గంగాధర్, బొజ్జ భాను, కిరణ్ గౌడ్,రాజిరెడ్డి, మారుతి, బాలకృష్ణ, దినేష్, సుధాకర్, నారాయణ, జగన్ గౌడ్, కుమ్మరి విట్టల్, రమేష్, మంగలి సాయిలు, అనిల్ గౌడ్, సమీర్, లతోపాటు చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిసి బెడ్ పనులకు శంకుస్థాపన

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్ డి ఎఫ్ అదనపు నిధుల కింద 8 లక్షలు మంజూరైన నిధులతో ఆదివారం సీసీ బెడ్ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ నిధులు మంజూరు కావడానికి ముఖ్యంగా బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని నిధులు మంజూరు చేపించడం సంతోషకరంగా ఉందని, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్ తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఆలయ ప్రాంగణం ముందర మట్టితో కూడిన మైదానం ఉండడం వల్ల ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర



ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సిసి బెడ్ కోసం నిదులు మంజూరు చేపించిన ముత్యాల సునీల్ కుమార్ కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాములు, పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, జిల్లా కార్యదర్శి గిర్మాజి గోపి, మాజీ ఎంపీపీ గిర్మాజీ గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మహిపాల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మలావత్ సుధీర్ నాయక్, మైనార్టీ జిల్లా సెల్ నాయకులు నజీర్, పట్టణ ఉపాధ్యక్షులు కొమిరే శ్రీధర్, కడపటి రాజేశ్వర్, న్యాయవాది కుదురుపాక ప్రవీణ్, గోనుగోప్పుల రమేష్, జక్కం పృథ్వీరాజ్, సాగర్, భోగ రమేష్, సుదం, గురువయ్య, ముస్కు రమేష్, జక్కం అశోక్, జైడి పెద్ద గంగారాం, చిన్న గంగారాం, కురుమ నరేష్, గంగాధర్ లు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు లో - మీ పేరు ఉందో లేదో తెలుసుకోండి

**సూర్య - మోపాల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను త్వరలో జారీచేయనుంది. అయితే కొత్త కార్డులు రాకున్న లిస్టులో పేరు ఉన్న అందరికి ఏప్రిల్ నుంచి రేషన్ బియ్యం పంపిణి చేస్తామని పౌరసరఫరాలశాఖ,మంత్రి ఉత్తమ్




కుమార్ రెడ్డి, ఇటి వల ప్రకటించారు. అయితే లిస్ట్ లో పేరు ఉందా లేదో చాలా మంది ఆందోళన చెందుతున్నారు.ఇది వరకు ఉన్న కార్డు లోనే కుటుంబ సభ్యుల యాడింగ్ కోసం చేసుకున్న దరఖాస్తులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దింతో వారు కార్డులో యాడ్ అయ్యారు. చేర్పుల కోసం దరఖాస్తు చేసుకోకున్న కుల గణన సమయంలో తీసుకున్న డేటా ఆధారంగా కూడ సభ్యులను పాత కార్డుల్లో యాడ్ చేశారు. దింతో ఏప్రిల్ నుంచి వారికి కూడ బియ్యం రానుంది. కార్డులో కుటుంబ సభ్యుల పేరు ఉందా లేదో తెలుసుకోవడం కోసం ఈ క్రింది లింక్ ను క్లిక్ చేయాలి. అందులో పాత లేదా కొత్త రేషన్ కార్డ్ నెంబర్ ఎంటర్ చేస్తే కుటుంబ సభ్యుల అందరి పేర్లు వస్తాయి. కొత్తగా ఎవరైనా యాడ్ అయితే వివరాలు కూడ తెలుస్తాయి. https.//epds.telangana.gov. In ఈ సైట్ ను ఉప యోగించి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు.

## మల్లికార్జున స్వామి ఆలయానికి వాటర్ ట్యాంకు వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం పట్టణానికి చెందిన కీర్తిశేషులు శెని శెట్టి విజయ్ కుమార్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సుమారు 20వేల రూపాయల విలువగల వాటర్ ట్యాంకును విచారణగా ఆలయ కమిటీ సభ్యులకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం మంద కృష్ణ మాదిగ సాధించిన విజయం

### - కనక ప్రమోద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

**సూర్య వేల్పూర్**



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన విజయ సారధి మంద కృష్ణ మాదిగ కు మోతే గ్రామంలో పాలాభిషేకం చేశారు. మొదటగా మాదిగ కుల సంఘ భవనం నుంచి అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ “ వర్గీకరణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి సాధించిన ఘనత మంద కృష్ణ మాదిగ గారికే దక్కిందని తెలియచేయడం జరిగింది. మాదిగ అమరవీరులక త్యాగం ద్వారా, మందకృష్ణ మాదిగ పోరటం ద్వారా ఈ వర్గీకరణ చట్టాన్ని సాధించడం జరిగిందని అన్నారు మాదిగ విద్యార్థులు వర్గీకరణ అవకాశాలను ఉపయోగించుకోవడానికి ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వేల్పూరు మండల ఇంచార్జి నాగం రాజేష్, మండల అధ్యక్షులు తెడ్డు శివరాజ్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బక్కోల ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు సాయిలు మాదిగ, మోతే కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది సంబరాలు

**సూర్య వేల్పూర్**



మండలంలోని ఉగాది సంబరాలను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ను మరియు కుల సంఘాల లోని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పురోహితులు పాల్గొని రాబోవు నూతన సంవత్సరం లో జరగబోయే మంచి చెడులను పంచాంగ శ్రవణం ద్వారా చదివి వినిపించారు. పలు గ్రామాల్లోని యువకులు ఉగాది పచ్చడి ప్రజలకు అందజేశారు. వేల్పూర్ మండల కేంద్రంలోని సేవా భారతి సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని అందజేశారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యాపూర్ లో ఘనంగా కుస్తీ పోటీలు

**సూర్య రెంజల్**



మండలంలోని కళ్యాపూర్ లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కుస్తీ పోటీలను నిర్వహించినట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగరాజు తెలిపారు. ఆదివారం విశ్వ వస నామ సంవత్సర (ఉగాది) పర్వదినాన్ని పురస్కరించుకొని, కొన్ని సంవత్సరాలుగా గ్రామ ఆనవాయితీ, సంప్రదాయాల మేరకు మల్లయోధులకు కుస్తీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుస్తీ పోటీలకు నిజామాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్ర నుండి మల్లయోధులు పోటీలో పాల్గొనడంతో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందజే శారు. మల్లయోధుల చివరి పోటీలలో గెలుపొందిన విల్లాస్ (బెల్లూర్) చెందిన మల్లయోధునికి 2000 రూపాయల నగదును గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఓడెక్క మోహన్, జల్లయ్య, మైనీ మోహన్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మోహన్, శంకర్, బాలయ్య, ప్రవీణ్, పోతన్న, శ్రీనివాస్, విజయ్, వీరయ్య, రామచందర్, రాములు, రవి, అఖిల్, వెంక గౌడ్, శ్రీను,గంగాధర్,బషీర్, మోహన్, రఘు, నవీన్, సంజీవ్, అంజయ్య, గ్రామస్తులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలో ఆదివారం ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకను ఘనంగా నిర్వహించుకున్నా రు.ఉగాది ప్రాముఖ్యం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని నిర్మించడం ప్రారంభించారని నమ్ము తారు. మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి వేదాలను బ్రహ్మకప్పగించిన సందర్భంగా ‘ఉగాది’ ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. ఈ తెలుగు నూతన సంవత్సర విశ్వ వసు నామ సంవత్సరంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పండుగ రోజున షడ్రుచులతో పానీయాన్ని చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వీకరి స్తారు.ఆలయాలలో పంచాంగ శ్రవణాలను పురోహితులు వివరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించుకోవాలి

**సూర్య రెంజల్**



రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువం టి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయి ంచుకోవాలని సింగల్ విండో చైర్మన్ ఇమ్రాన్ బేగ్ అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని నీలా ప్రాథమిక సహకారం సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి ంచారు. ప్రభుత్వం రైతుల కోసం మద్దతు ధరకు కల్పించడం జరిగిందని, దళారులకు అమ్ముకొని మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించుకోని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రైతులను కోరారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు గంగా కిషన్, బలరాం, మాజీ వైస్ ఎంపీపీ యోగేష్, నాయకులు రాఘవేందర్, గంగా కృష్ణ, సుభాష్, శంకర్, సాయిలు, కార్యదర్శి రాందాస్, సిబ్బంది శంకర్, అర్బాస్, రైతులు తదితరులు ఉన్నారు.

## నేటితో ముగియనున్న వడ్డీ రాయితీ

**సూర్య,భీమ్‌గల్**



తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన వడ్డీ రాయితీ గడువు నేటితో ముగియనున్నట్టు మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ అన్నారు. ఆర్థిక సంవత్సరం చివరికి చేరుకోవడంతో ఆదివారం సైతం ప్రత్యేక పన్ను వసూలు బృందంతో కలిసి ఇంటి పన్ను, వ్యాపార పన్నులను వసూలు చేశారు. ప్రభుత్వం ఇంట్రెస్ట్ పై 90 శాతం రాయితీ ప్రకటించిన నేపథ్యంలో చివరి రోజు వరకు ప్రజలు పన్నులు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బకాయి దారులు ప్రభుత్వం కల్పించిన వడ్డీ రాయితీ వెసులుబాటును ఉపయోగించుకుని మున్సిపల్ కు చెల్లించాల్సిన టాక్స్ పే చేయాలని అన్నారు. పన్నులు చెల్లించడం ద్వార పట్టణం అభివృద్ధి చెందడానికి దోహదపడిన వారువుతారన్నారు. ఆదివారం అంజుమన్ కమిటీ తో పాటు ఇతర వర్గాల వారినుండి రూ 2లక్షల 50 వేయిల పన్నులు సేకరించారు. ఈ కార్యక్రమం లో పన్ను ప్రత్యేక వసూలు బృందం, మున్సిపల్ సిబ్బంది మేనేజర్ నరేందర్, ఆర్ఐ రాజేశ్వర్, పల్లికొండ శ్రీధర్, సున్నపు ఓంకార్, నవీన్, రాజేశ్వర్, మాణిక్యం, వెంకటేష్, రాజేందర్, భాను, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, రఘు, కాలిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ముహూర్తం

## -గుంజీలిలో రామాలయం ప్రారంభోత్సవం - సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠాపన

## -మదవనంద సరస్వతి,బాలయోగి రాములు ఆధ్వర్యంలో పూజలు - ప్రారంభానికి ముస్తాబైన ఆలయం

**సూర్య మాక్లూర్**

అనుకున్న ముహూర్తం రానే వచ్చింది.ఆలయ ప్రారంభానికి అంతా సిద్ధమైంది.ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.విగ్రహాల ప్రతిష్టాపనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.నాల్గు రోజులుగా మాక్లూర్ మండలం గుంజీలి గ్రామంలో కొనసాగనున్న పూజ కార్యక్రమాల్లో భాగంగా నాలుగో రోజు గురువారం శ్రీ సీతారామచంద్రస్వామి నూతన ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన జరుగును.ఆలయంలో దేవత మూర్తుల విగ్రహాలను శ్రీశ్రీశ్రీ మదవనంద సరస్వతి స్వామి,శ్రీ బాలయోగి రాములు మహారాజ్ స్వామి ప్రతిష్టాపన చేయనున్నారు.



శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో కనులపండవగా నిర్వహిస్తారు.

**40 ఏళ్ల కళ నెరవేరిన వేళ**

తమ గ్రామ ప్రజల 40 ఏళ్ల నాటి కళ నెరవేరినందున గ్రామస్తులు సంతోషంగా ఉన్నారని రామాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు గోపు రంజిత్ కుమార్ అన్నారు.నాలుగు రోజులు పాటు జరుగనున్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి మండల ప్రజలు అందరూ రావాలని కోరారు.నాలుగు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. సోమవారం రోజు గ్రామ పోలిమేర నుండి మంగళహారతులతో దేవత విగ్రహల ఊరేగింపు,అగ్ని ప్రతిష్ఠ,గణపతి హవనం కార్యక్రమాలను భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై,నాలుగు రోజుల కార్యక్రమాలను విజయవంతం చేయాలని రామాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు గోపు రంజిత్ కుమార్ తెలిపారు.

# చత్రపతి శివాజీ అన్య మతాలను ఆదరించాడు

## - వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ అన్ని మతాలను ఆదరించాడని ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజాంసాగర్ మండలంలోని తన స్వగ్రామమైన వడ్డేపల్లి గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ గొప్ప యోధుడని తన రాజ్యంలో పరమత సహనం పాటించాడని అన్ని కులాలను



మతాలను వర్గాల వారిని సమాన దృష్టితో చూసాడన్నారు. ఆయన రాజ్యంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండేవారు అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని మనందరం నడుచుకోవాలి అన్నారు. గ్రామంలోని యువకులందరూ కలిసికట్టుగా కష్టపడి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ఆయన వారిని అభినందించారు. యువత అంతా మంచి మార్గంలో నడవాలన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు, మాజీ ఎంపీ బిబిపాటిల్ కు, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ కు, నిజాంసాగర్ ఎస్సై శివ కుమార్ లకు గ్రామ యువకులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు పనుల ప్రారంభం

**సూర్య వేల్పూర్**



మండలంలోని కోమన్ పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ముత్యాల సునీల్ రెడ్డి మం జూరు చేయించిన 25 లక్షల రూపాయల విలువైన సిమెంట్ రోడ్డు పనులను ఈరోజు ప్రారంభి ంచారు. ఇట్టి పనులను గ్రామాభి వృద్ధి కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సారెడ్డి సీనియర్ నాయకులు చరణ్ కుమార్, సచిన్, మాజీ సర్పంచ్ కుకునూరు లింగన్న సిమెంట్ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిమెంట్ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించిన ముత్యాల సునీల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పోస్టర్ ప్రవీణ్ ను చంపినవారిని కఠినంగా శిక్షించాలి

### - జప్తి జాన్కంపల్లి లో కొవ్వొత్తులతో ర్యాలీ

**సూర్య,నాగిరెడ్డిపేట్**

గత వారం రోజుల క్రితం రాజమండ్రి పట్టణంలో పోస్టర్ ప్రవీణ్ ను చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండలం లోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో హోసన్న మందిరం పాస్టర్ రవి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కొంతకాలం నుండి భారతదేశంలో స్వేచ్ఛా స్వతంత్రాలకు కొంతమంది అవరోధం కలిగిస్తు న్నారని,అలాంటి వారి వలన లౌకిక భారతదేశ ప్రతిష్ట దెబ్బతింటుందని ప్రభుత్వం ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నవారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.జాప్తీ జాన్కంపల్లి సంఘ విశ్వాసులు, అందరు కలిసి గ్రామంలో వీధుల గుండా కొవ్వొత్తులతో ర్యాలీ తీసినారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### - ఎస్సై శివకుమార్

**సూర్య నిజాంసాగర్**



గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో అన్ని రోడ్ల కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ప్రస్తుతం పని చేయకుండా ఉన్న సీసీ కెమెరాలు బాగు చేయించాలని ఆయన అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు గ్రామస్తులంతా సహకరించాలని ఆయన అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ శివకుమార్కు గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మాజీ సర్పంచ్ సంధ్యారాణి ప్రజా పండరి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, మాజీ ఎంపీటీసీ రాజారాం, గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ కు సన్మానం

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఆదివారం పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ కు యువకులు గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు.

## కామారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి పట్టణ గౌరవ అధ్యక్షునిగా జొన్నల శ్రీనివాస్ నాయి, పట్టణ అధ్యక్షునిగా మంగళారపు సాయి కుమార్, ఉపాధ్యక్షులుగా జొన్నల వేణు కుమార్. కోశాధి కారిగా కండెల దేవరాజ్, కార్యదర్శిగా దుబ్బాక మురళి, సంయుక్త కార్యదర్శిగా లక్కుంట్ల నవీన్ సలహాదారులుగా మంగళారపు సుదర్శన్, జనాపాల రామస్వామి, కమిటీ పెద్దలుగా నరేందర్ దేమే రాజయ్య అరటి లక్ష్మణ్ ఆలకుంట్ల శ్రీనివాస్ జొన్నల బాలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## మండలంలో ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శనలు

**సూర్య- బిక్కనూర్**



తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు పెద్ద మల్లారెడ్డి, జంగంపల్లి, అంతంపల్లి తదితర గ్రామాలలో ఎడ్లబండ్ల ప్రదర్శన, ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రంలో అందంగా అలంకరించిన ఎడ్లబండ్లలో దేవతామూర్తుల చిత్రపటాలను పెట్టి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా సిద్ధి రామేశ్వర ఆలయానికి తీసుకువెళ్లి అనంతరం స్థానిక మల్లన్న ఆలయ వరకు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తునికి వేణు, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, అఖిలపక్ష నాయకులు సరస్వతి ప్రభాకర్, అంబల్ల మల్లేశం, దయాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి కుల సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## షబ్బీర్ అలీని కలిసిన పార్టీ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బస్వాపూర్ శాఖ అధ్యక్షుడు సిద్ధిరాములు, మాజీ గ్రామ సర్పంచ్ లంబాడి స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్ పార్టీ నాయకులు ఉన్నారు

## నవదుర్గా దేవి ఆలయంలో పంచాంగ శ్రవణం

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలోని పాత కలెక్టరేట్ వద్ద గల నవదుర్గా దేవి ఆలయంలో, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆలయ అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, టీజీఓ, అధ్యక్షుడు ఆలూర్ కిషన్ కార్యదర్శి, సంఘం అమృత్ కుమార్, సలహాదారులు ఆకుల ప్రసాద్, ఉమా కిరణ్, ఆలయ అర్చకులు యజ్ఞం ప్రవీణ్ కుమార్, దాస్, సత్యం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువకునికి సన్మానించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటును కృషి చేసిన యువకుడు విట్టల్ గౌడ్ కు ఆదివారం జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి లు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నాయకులు ప్రజా పండరి, రాజారాం, బొజ్జ అంజయ్య తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పేట్ లో ప్రారంభమైన నల్ల పోచమ్మ జాతర

## - మండల కేంద్రంలో ఆకట్టుకున్న ఎడ్లబండ్ల ప్రదర్శన - పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

**సూర్య, నాగిరెడ్డిపేట్,01**

ఉగాది పండుగ పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయం చుట్టూ భారీ ఎత్తున ఎడ్లబండ్ల ప్రదర్శన మొదటి రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలో చుట్టుపక్కల గ్రామాలైన, పోచారం, వదలపర్తి, మాల్ తుమ్మెద, చినూర్, వాడి, గోపాల్ పేట్, నాగిరెడ్డిపేట్, లింగంపల్లి, బంజారా తాండ, గ్రామాల నుంచి, ఎడ్ల బండ్లు, తరలివచ్చాయి, ప్రజలు భక్తులు భారీగా



తరలివచ్చి ఎడ్లబండ్ల ప్రదర్శనను తిలకించారు, నల్ల పోచమ్మ అమ్మవారికి పత్రిక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు, అమ్మవారికి దర్శించుకునేందుకు అన్ని సదుపాయాలు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు, ఎల్లారెడ్డి డి.ఎస్.పి. శ్రీనివాసరావు, సీఐ రవీందర్ నాయక్,స్థానిక ఎస్సై మల్లారెడ్డి,ఆధ్వర్యంలో ఎటువంటి అల్లర్లు లేకుండా పోలీస్ సిబ్బంది, కట్టదిట్టంగా పర్యవేక్షించారు, ఎడ్ల గుండ్ల ప్రదర్శన కార్యక్రమంలో, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా ఉగాది పండుగ సంబరాలు

**సూర్య ఎర్గట్ల**

ఏర్గట్ల: నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఏర్గట్ల పోలిమేరలోని భీమన్న దేవాలయం వద్ద స్థానిక చిన్నరేండ్ల, పెద్దరేండ్ల ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానము, జాతర నిర్వహిం చారు. మండలంలోని బట్టాపూర్ గ్రామంలో



ఎస్సీ మాదిగ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మరియు తడపాకల గ్రామంలోని గోదావరి ఘట్టునగల శ్రీ సీతారామ ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భక్తులు విరాళాలు ఇస్తూ అన్న ప్రసాద్ స్వీకరించారని తెలిపారు.

## కోదండ రామాలయంలో సామూహిక రామ రక్ష స్తోత్రం పారాయణం

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ శ్రీ కోదండ రామాలయంలో ఉగాది పండగ పురస్కరించుకొని మహిళలు శ్రీరామ రక్ష స్తోత్రం, శ్రీరామ నామాలు, హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం చేసారు. ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు తొమ్మిది రోజులపాటు సామూహిక పారాయణం చేస్తున్నట్లు మహిళలు తెలిపారు. అంతకుముందు ఆలయ పూజారి శేషు పంతులు పంచాంగ శ్రవణం పఠనం చేసి, భక్తులకు పచ్చడి ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉగాది పండగ పురస్కరించుకొని కుస్తీ పోటీలు నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొ ని కుస్తీ పోటీలను నిర్వహించారు. పడమటి ఆలయ కమిటీ ఆధ్వర్యం లో కుస్తీ పోటీలను ఘనంగా నిర్వ హించారు. తెలంగాణ ప్రాంతం నుండి కాకుండా సరిహద్దుల్లో ఉన్నటువంటి మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వచ్చిన కుస్తీ వీరులు పోటీలలో పాల్గొన్నారు. ఈ కుస్తీ పోటీలలో ఆయా ప్రాంతాల నుండి వచ్చినటువంటి వీరులతో పోటీలు రసవత్తరంగా కొనసా గాయి. పోటీలో గెలిచినటువంటి కుస్తీ వీరులను ఆలయ కమిటీ సభ్యులు నగదు తో పాటు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు రంజాన్ వేడుకల్లో ప్రశాంత్ రెడ్డి

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్,బాబాపూర్ గ్రామాలలో సోమవారం జరిగే రంజాన్ వేడుకల్లో బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి వర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొం టారు. పార్టీ మండల అధ్యక్షులు ఎమ్మెల్యే పర్యటన వివరాలు వెల్లడించారు. ఉదయం 9 గంటలకు పట్టణ కేంద్రంలో, 9.30 గంటలకు బాబాపూర్ లో జరిగే రంజాన్ వేడుకల్లో పాల్గొంటారు. రెండు చోట్ల ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయనున్నారు.అనంతరం జిల్లా మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మొయిస్ నివాసంలో రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొంటారు. మండల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పార్టీ అధ్యక్షులు కోరారు.

## ఉగాది పర్వదిన సందర్భంగా ఘనంగా పంచాంగ శ్రవణం పాల్గొన్న - కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక వీక్లీ మార్కెట్లో దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర ఉగాది పండగ సందర్భంగా పంచాంగ శ్రవణాన్ని వేద పండితులు వినిపించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొని పంచాంగాన్ని విన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్లబండ్ల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు ఆయన వెంట బిజెపి నాయకులు పట్టణ ప్రముఖులు ఆయా కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మత్తడి పోచమ్మకు ఎడ్ల బండ్ల ప్రదర్శన

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల సమీపంలో గల ఆదిపరాశక్తి మత్తిడి పోచమ్మకు ఆదివా రం లింగంపేట్ మండల ప్రజలు ఘనంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహి ంచారు.మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు,భక్తులు మత్తడి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ప్రతి ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల సమీపంలో గల మత్తడి పోచమ్మకు ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించడం ఆనవాయితీ,ఎడ్ల బండ్ల ప్రదర్శనలో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ లింగంపేట్ ఏఎస్ఐ ప్రకాష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. మత్తడి పోచమ్మకు భక్తుల దర్శనార్థం ఆలయ కమిటీ అధ్యక్షుడు దూరిశెట్టి అశోక్ భక్తులకు క్రమ పద్ధతిలో దర్శనం జరిగేలా ఏర్పాటు చేశారు.

## మైనార్టీ మహిళలకు దుస్తులు పంపిణీ చేసిన హైకోర్టు న్యాయవాది సతీమణి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల మైనార్టీ పేదలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హైకోర్టు లాయర్ మోహిని ఖాద్రి సతీమణి ఇస్రత్నిసా బేగం,కుటుంబ సభ్యులు నెహ్రూనిస్సా బేగం ఆదివారం 600 వందలకు పైగా మహిళలకు చీరలు,మగవారికి దుస్తులు నగదు అందజేశారు. ప్రతి ఏట రంజాన్ మాసంలో మహిళలకు, పురుషులకు దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీగా పెట్టుకున్న మోహిన్ ఖాద్రి కుటుంబాన్ని పలువురు అభినందించారు.

## కేటీఆర్ కు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటిసి

### - ఉమన్నగారి మనోహర్ రెడ్డి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పీటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు,గాంధారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు ఉన్నారు.

## ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ముదిరాజ్ సంఘం నేతల పిలుపు మేరకు విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసినట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుల్లపల్లి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు జోడు జయరాజ్, అయ్యపల్లి సాయిబాబా, జోడు నారాయణ, దాసరి విఠల్, ఉబ్బు నారాయణ, జోడు ప్రశాంత్, దాసరి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**సూర్య వేల్పూర్**



బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని రైతన్న సంతోషంగా ఉన్నప్పుడే అందరం బాగుంటామని అన్నారు. అందరూ కూడా ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో తులతూగాలని అన్నారు. ఇట్టి పండుగను పెద్దలు పిల్లలు ఆనందదాయకంగా జరుపుకోవాలని కోరారు.

## ఈద్గాను తనిఖీ చేసిన- సీపీ సాయి చైతన్య

**సూర్య - మోపాల్,**



నిజామాబాద్ నగరంలోని ఖిల్లా ప్రాంతంలో ఉన్న ఈద్గాను సీపీ సాయి చైతన్య ఆదివారం తనిఖీ చేశారు. రంజాన్ సందర్భంగా పరశీలించారు. ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా కట్టు దిట్ట మైన భద్రత కల్పించాలని సూచించారు.

## మైనార్టీ సోదరులతో ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోని మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ సందర్బంగా ముస్లిం సోదరులకు ముదస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు కుడుమల సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, పార్టీ పట్టణ అధ్యక్షులు పాతకుల వినోద్ గౌడ్,మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సొసైటీ వైస్ చైర్మన్ మత్తుమాల ప్రశాంత్ గౌడ్ ,మాజీ జడ్పీటీసీ గాయాజోద్దీన్, హరీఫ్, గఫ్ఫార్, హాజర్, షేకవత్ అలీ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.